# శాతవాహనులు 2

1. **గౌతమీ పుత్ర శాతకర్ణి శక రాజైన సహాపానుని ఓడించినట్లు తెలిపే ఆధారము**

ఎ) వెండి నాణేలు బి) తామ్ర శాసనం

సి) పోటిన్ నాణేలు డి) నాణేలపై తిరిగి తన పేరుతో ముద్రించుట

2. **శాతవాహన రాజుల కాలంలో నగర పాలకులను ఈ విధంగా పిలిచేవారు.**

ఎ) శ్రేణులు బి) మండలాదీశులు సి) నిగమసభ డి) ఆమాయ్యలు

3. **శాతవాహనులకు రోమ్ సామ్రాజ్యంలో గల వాణిజ్యానికి సంబంధించి సరియైనది కానిది?**

ఎ) రోమన్ బంగారు నాణేలు దక్షిణ భారతదేశంలో విరివిగా దొరుకుట

బి) రోమ్ వాణిజ్యం రోమన్‌లకే అనుకూలంగా ఉండటం

సి) శాతవాహనులకు అనుకూలంగా ఉండటం

డి) భారతదేశం నుంచి విరివిగా ముస్లిం దుస్తులు, చందనపు బొమ్మలు ఎగుమతి చేయడం

4. **అశోకుని శిలాశాసనం ఆంధ్రులు మౌర్యసామ్రాజ్యంలో వారని తెలుపుతుంది.**

ఎ) 11వ శిలాశాసనం బి) 13వ శిలాశాసనం

సి) 14వ శిలాశాసనం డి) 12వ శిలాశాసనం

5. **ఆంధ్రులకు దక్షిణాన ఉన్న తమిళులు ఆంధ్రులను ఈ విధంగా పిలిచేవారు**

ఎ) వడుగర్ బి) తిరు సి) సంగం డి) నాయక్

6. **మత్స్యపురాణం ప్రకారం శాతవాహ వంశ రాజుల సంఖ్య**

ఎ) 30 బి) 26 సి) 17 డి) 29

7. **'ది పెరిప్లస్ ఆఫ్‌ది ఎరిత్రియన్ సి' గ్రంథకర్త**

ఎ) టాలమి బి) అరిస్టాటిల్ సి) రాబర్ట్ సీవెల్ డి) పై వారెవరు కాదు

8. **'కవిత్సలుడు' అని బిరుదు గల రాజు**

ఎ) శ్రీ కృష్ణ దేవరాయలు బి) పెదకోమటి వేమారెడ్డి

సి) రాజరాజ నరేంద్రుడు డి) హాలుడు

9. **ధరణికోట శాసనం ఈ క్రింది ఏ శాతవాహన రాజుకి సంబంధించినది.**

ఎ) వాశిష్టిపుత్ర పులమావి బి) గౌతమిపుత్ర శాతకర్ణి

సి) యజ్ఞశ్రీ పుత్ర శాతకర్ణి డి) హాలుడు

10. **శాతావాహనుల కాలంలో పల్నాడు ప్రాంతం దేనికి ప్రసిద్ధి**

ఎ) బంగారం బి) వజ్రాలు సి) నేత దుస్తులు డి) దంతపు బొమ్మలు

SAKSHI

11. 'కాతంత్రీయం' అనే సంస్కృత వ్యాకరణ గ్రంథాన్ని రచించినది?

ఎ) ఆచార్య నాగార్జునుడు బి) గుణాఢ్యుడు సి) హాలుడు డి) శర్వవర్మ

12. శాతవాహనుల కాలం నాటి 'కొడాయిరా'ను ప్రస్తుతం ఎలా పిలుస్తున్నారు?

ఎ) కోరంగి బి) గూడూరు సి) ఘంటసాల డి) సోపార

13. ఆంధ్రుల ప్రస్తావన మొట్టమొదటి సారిగా గల ఐతరేయ బ్రాహ్మణం ఏ వేదానికి సంబంధించినది.

ఎ) ఋగ్వేదం బి) యజుర్వేదం సి) సామవేదం డి) అదర్వణ వేదం

14. ఆంధ్ర మహావిష్ణువు దేవాలయం ఎక్కడ వుంది?

ఎ) సింహాచలం బి) కృష్ణా జిల్లాలోని శ్రీకాకుళం

సి) చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తి డి) నల్గొండలోని యాదగిరిగుట్ట

15. గుణాఢ్యుడు రచించిన 'బృహత్కథ' ఏ భాషలో ఉంది.

ఎ) ప్రాకృతం బి) పైశాచికం సి) సంస్కృతం డి) తెలుగు

16. శాతవాహనుల కాలంనాటి తొలి గుహ చైత్యాలు ఇక్కడ వున్నాయి.

ఎ) గుంటుపల్లి బి) అమరావతి సి) బొర్రా గుహలు డి) ఉండవల్లి

17. యజ్ఞశ్రీ పుత్ర శాతకర్ణి నాణేలపై గల ముద్ర

ఎ) ఓడ బి) మత్స్య సి) పద్మం డి) బౌద్ధస్తూపం

18. విష్ణు కుండినులు పోషించిన భాష

ఎ) పాకృతం బి) తెలుగు సి) సంస్కృతం డి) తమిళం

19. విష్ణుకుండినుల ఇష్టదైవం

ఎ) శ్రీ పర్వతి స్వామి బి) చిత్రరథ స్వామి సి) పరమేశ్వరుడు డి) విరూపాక్షుడు

20. సముద్ర గుప్తుడు ఓడించిన పల్లవ రాజు

ఎ) శివస్కంధ వర్మ బి) విష్ణుగోవుడు సి) వీరకూర్చవర్మ డి) రెండవ నరసింహవర్మ

21. 'మంచికల్లు' శాసనం ఏ వంశ రాజుల గురించి తెలుపుతుంది.

ఎ) ఇక్ష్వాకులు బి) విష్ణు కుండినులు సి) పల్లవులు డి) బృహత్పలాయనులు

22. విజయవాడ (బెజవాడ) లోని కార్తికేయ దేవాలయాన్ని నిర్మించింది.

ఎ) మొదటి యుద్ధ మల్లుడు బి) విజయాదిత్యుడు

సి) నరసింహ వర్మ డి) రాజరాజనరేంద్రుడు

23. 108 శివాలయాలను నిర్మించిన చాళుక్యరాజు

ఎ) రెండో విజయాదిత్యుడు బి) గుణగ విజయాదిత్యుడు

సి) కుబ్జ విష్ణువర్ధనుడు డి) రెండో పులకేశి

SAKSHI

24. 'అయ్యవోలు శాసనం' ఎవరి విజయాలను గురించి తెలుపుతుంది.
ఎ) గుణగ విజయాదిత్యుడు బి) రెండో పులకేశి
సి) కుబ్జ విష్ణు వర్ధనడు డి) రెండో విజయాదిత్యుడు

25. ఉండవల్లి గుహలు ప్రస్తుతం ఏ జిల్లాలో వున్నాయి?
ఎ) కృష్ణా బి) గుంటూరు సి) నెల్లూరు డి) ప్రకాశం

26. భైరవ కొండ గుహలు ఏ జిల్లాలో ఉన్నాయి.
ఎ) గుంటూరు బి) నెల్లూరు సి)కృష్ణా డి) ప్రకాశం

27. విష్ణు కుండినుల రాజధాని?
ఎ) వినుకొండ బి) ధరణికోట సి) శ్రీ పర్వతం డి) వేంగి

28. రేనాటి చోళుల మూల పురుషుడు
ఎ) కరికాళ చోళుడు బి) ధనంజయ వర్మ సి) మహేంద్రవర్మ డి) విజయకామ చోళ

29. శూన్య వాదాన్ని ప్రభోదించింది?
ఎ) ఆచార్య నాగార్జునుడు బి) భోదిసత్త్వుడు సి) కనిష్కుడు డి)శ్రీహర్షుడు

30. ఆచార్య నాగార్జునుడు శాతవాహన రాజుల్లో ఎవరికి సమకాలికుడు?
ఎ) యజ్ఞశ్రీ పుత్ర శాతకర్ణి బి) శ్రీముఖుడు
సి) గౌతమీ పుత్ర శాతకర్ణి డి) మొదటి శాతకర్ణి

31. శాతవాహనుల నాణేలను ఏ విధంగా పలిచేవారు?
ఎ) హాలిసిక్క బి) కర్షపణములు సి) స్వర్ణపలకలు డి) పైవేవీ కావు

32. ప్రఖ్యాత శివలింగం గల చిత్తూరు జిల్లాలోని గుడిమల్లం ఏ రాజుల కాలానికి చెందినది?
ఎ) శాతవాహనులు బి) విష్ణుకుండినులు సి) వేంగి చాళుక్యులు డి) కాకతీయులు

33. చేజర్ల శిలాశాసనం ఏ రాజు వంశీయులను గురించి తెలుపుతుంది?
ఎ) ఇక్ష్వాకులు బి) ఆనంద గోత్రులు సి) బృహత్పలాయనులు డి) పల్లవులు

34. జయవర్మ కొండముది శాసనం ఏ రాజ వంశీయులను గురించి తెలుపుతుంది?
ఎ) బృహత్పలాయనులు బి) విష్ణుకుండినులు
సి) ఆనంద గోత్రులు డి) ఇక్ష్వాకులు

35. సమస్త గాంధర్వ విద్యల్లో ప్రావీణ్యురాలైన 'చెల్లవ్వ'ను పోషించిన రాజు?
ఎ) మొదటి అమ్మరాజు బి) మొదటి చాళుక్య భీముడు
సి) గుణగ విజయాదిత్యుడు డి) రాజరాజనరేంద్రుడు

36. నిర్వచనోత్తర రామాయణ గ్రంథకర్త?
ఎ) తిక్కన బి) వాల్మీకి సి) నన్నెచోడుడు డి) నాచన సోముడు

37. ప్రఖ్యాత కన్నడ కవియైన 'పంపకవి' ఎవరి ఆస్థానంలోని వాడు?

ఎ) కులోత్తుంగుడు బి) అరికేసరి సి) చాళుక్యభీముడు డి)రాజరాజనరేంద్రుడు

38. ఆంధ్రదేశంలో హిందూ గుహాలయాలను (Cave Temples) మొట్టమొదటి సారిగా నిర్మించిన వారు

ఎ) విష్ణు కుండినులు బి) ఇక్ష్వాకులు సి) ఆనంద గోత్రులు డి)బృహత్పలాయనులు

39. ద్రాక్షారామంలోని భీమేశ్వరాలయాన్ని నిర్మించినది?

ఎ) యుద్ధమల్లుడు బి) మొదటి చాళుక్య భీముడు

సి) గుణగ విజయాదిత్యుడు డి) నరసింహ వర్మ

40. తూర్పు గోదావరి జిల్లాలోని 'బిక్కవోలు' దేవాలయాల సముదాయాన్ని నిర్మించినది?

ఎ) విజయాదిత్యుడు బి) కులోత్తుంగ చోళుడు

సి) సింహ విష్ణువు డి) గుణగ విజయాదిత్యుడు

41. 'కంటక శిల' దేనికి పూర్వ నామము?

ఎ) చట్టప్రోలు బి) కోరంగి సి) జగ్గయ్యపేట డి) ఘంటసాల

42. అలహాబాదు స్తంభ శాసనంలో పేర్కొన్న 'శాలంకాయన రాజు'

ఎ) విష్ణు గోపుడు బి) హస్తివర్మ సి) నందివర్మ డి) విక్రమేంద్ర వర్మ

43. ఉజ్జయినీ రాకుమార్తెను వివాహమాడిన ఇక్ష్వాకు రాజు

ఎ) వీర పురుషదత్తుడు బి) రుద్రపురుష దత్తుడు

సి) మొదటి ఎహుబల శాంతమూలుడు డి) శ్రీక్షాంతమూలుడు

44. ఈవూరు, పొలమూరు శాసనాలు ఏ రాజ వంశస్థులను గురించి తెలుపుతాయి?

ఎ) విష్ణు కుండినులు బి) శాలంకాయనులు

సి) ఆనంద గోత్రులు డి) బృహత్పల్లవులు

45. కింది వారిలో ఎవరు త్రికూట పర్వతాధిపతులు?

ఎ) ఆనంద గోత్రులు బి) విష్ణు కుండినులు

సి) బృహత్పలాయనులు డి) శాలంకాయనులు

46. నవబ్రహ్మ ఆలయాలు ఎక్కడ వున్నాయి?

ఎ) అహోబిలం బి) అలంపూర్ సి) నాగార్జున కొండ డి) ద్రాక్షారామం

47. తెలుగులో కుమార సంభవ గ్రంథకర్త?

ఎ) కాళిదాసు బి) శ్రీనాథుడు సి) పాల్కురికి సోమన డి) నన్నెచోడుడు

48. మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్‌లోని నవబ్రహ్మ ఆలయాలు ఈ రాజవంశీయుల కాలానికి చెందినవి?

ఎ) పశ్చిమ (బాదామి) చాళుక్యులు బి) కాకతీయులు

సి) తూర్పు చాళుక్యులు డి) విజయనగర రాజులు

SAKSHI

49. చోళ తూర్పు చాళుక్య రాజ్యాలను ఏకం చేసిన రాజు

ఎ) కులోత్తుంగ చోళుడు
బి) రాజేంద్ర చోళుడు
సి) విజయాదిత్యుడు
డి) రాజరాజ చోళుడు

50. ఆంధ్రాలో వీరశైవ మతాన్ని ప్రవేశపెట్టి ప్రచారం చేసిన వారు

ఎ) బసవేశ్వరుడు
బి) పండితారాధ్యుడు
సి) పాల్కురికి సోమనాధుడు
డి) విశ్వేశ్వర శంభు

<u>జవాబులు</u>

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | డి | 2. | సి | 3. | డి | 4. | బి | 5. | ఎ | 6. | ఎ | 7. | డి |
| 8. | డి | 9. | ఎ | 10. | బి | 11. | డి | 12. | సి | 13. | ఎ | 14. | బి |
| 15. | బి | 16. | ఎ | 17. | ఎ | 18. | సి | 19. | ఎ | 20. | బి | 21. | సి |
| 22. | ఎ | 23. | ఎ | 24. | బి | 25. | ఎ | 26. | బి | 27. | ఎ | 28. | ఎ |
| 29. | ఎ | 30. | ఎ | 31. | బి | 32. | ఎ | 33. | బి | 34. | ఎ | 35. | బి |
| 36. | ఎ | 37. | బి | 38. | ఎ | 39. | బి | 40. | డి | 41. | డి | 42. | బి |
| 43. | ఎ | 44. | ఎ | 45. | డి | 46. | బి | 47. | డి | 48. | ఎ | 49 | బి |
| 50. | బి | | | | | | | | | | | | |

SAKSHI